ప్రజల మాట ప్రగతి బాట

# బెల్లంపల్లి నియోజకవర్గం

# రైతు బంధు రాకుండా కాంగ్రెస్ అడ్డుకున్నది..

- రబీ పంటకు సాయం రాకుండా కుట్రలు చేసి ఆపిండ్రు..
- కాంగ్రెస్‌కు ఓటు వేస్తే రైతులకు కష్టాలే..
- బెల్లంపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి దుర్గం చిన్నయ్య



నెన్నెల : జంగాల్‌పేట ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే అభ్యర్థి దుర్గం చిన్నయ్య



నెన్నెల : మన్నెగూడెంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి చిన్నయ్య

నెన్నెల,నవంబర్27: 'కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే రైతుల బతుకులు ఆగమవుతయి..వారి మాటలు నమ్మి ఓటు వేస్తే కష్టాలు కొని తెచ్చుకున్నట్లే. రైతులారా కాంగ్రెసోళ్లను నమ్మకండి జాగ్రత్త సీఎం కేసీఆర్ సార్ రైతులకు అందించే పెట్టుబడి సాయం ఇయ్యకుండా కాంగ్రెసోల్లు ఆపిండ్లు'అని బెల్లంపల్లి బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి దుర్గం చిన్నయ్య అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం నెన్నెల మండలంలోని జెండావెంకటాపూర్, జంగాల్‌పేట, మన్నెగూడెం, కోనంపేట గ్రామాల్లో ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు సోమవారం నుంచే ఖాతాల్లో పడే రైతు బంధు డబ్బులు కాంగ్రెస్ పార్టీ చేసిన కుట్రతో ఆగిపోయాయన్నారు. రైతులపై కాంగ్రెస్‌కు పట్టింపులేదని రైతులను మోసం చేయడం తప్పా వారికి మంచి చేయడం తెలువదన్నారు. అలాంటి కాంగ్రెస్ పార్టీని రైతులు ఎవరూ నమ్మవద్దన్నారు. వారి గాలి మాటలు నమ్మి ఎవరూ మోసపోవద్దన్నారు. పీసీసీ అధ్యక్షుడే స్వయంగా రైతు భరోసా పథకం రైతులకు, కౌలు రైతులకు ఇస్తామని సభల్లో చెవులు పగిలి పోయేలా ప్రచారం చేసిన ఆ నాయకుడు రెండురోజుల కిందట మాత్రం ఒకరికే రైతు భరోసా ఇస్తామని అనడం రైతులను మోసం చేయడమేనన్నారు. పంటలకు 3 గంటల కరెంటు చాలని 10 హెచ్‌పీ మోటర్లు పెట్టుకోవాలంటున్నారని అన్నారు. మూడు గంటల కరెంటుతో 10 హెచ్‌పీ మోటర్ నడుస్తుందా ? అందరూ ఒకేసారి మోటర్లు వేస్తే కరెంటు ఉంటుందా ? అని ప్రశ్నించారు. రైతులారా మీకు 24 గంటల కరెంటు ఇచ్చే ప్రభుత్వం కావాలా ? లేక పంటలు ఎండి పోయేలా 3 గంటల కరెంటు ఇచ్చే ప్రభుత్వం కావాలా ? అనేది రైతులే నిర్ణయించుకోవాలన్నారు. ధరణి రద్దు చేస్తే మళ్లా పటేల్ పట్వారీ వ్యవస్థ తీసుకువస్తామంటున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే రైతుల భూములు పేర్లు రాత్రికి రాత్రే మారిపోతాయి. వాడ వాడనా బీఆర్ఎస్ చేస్తున్న అభివృద్ధి గ్రామాల్లో చూస్తేనే తెలుస్తుందన్నారు. సూట్ కేస్‌లతో వచ్చే నాయకులను అడగండి అభివృద్ధి ఏదని ఐదేళ్లకోసారి వచ్చి పోయే వారు కావాలా ? నిత్యం ప్రజల్లో ఉండే వారు కావాలా అని ప్రశ్నించారు. మరో సారి అవకాశం ఇవ్వండని మండలాన్ని మరింత ముందుకు తీసుకుపోతానని చెప్పారు. ఆయన వెంట ఎంపీపీ రమాదేవి, జడ్పీటీసీ సింగతి శ్యామల, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సాగర్‌గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ మేకల మల్లేశ్, ఆత్మ చైర్మన్ సున్నం రాజు, రైతు బంధు సమితి అధ్యక్షుడు అశోక్‌గౌడ్, ఎంపీటీసీలు తిరుపతి, కో ఆప్షన్ సభ్యులు ఇబ్రహీం, సర్పంచ్‌లు ఏస్కూరి లక్ష్మి, తిరుపతి రెడ్డి, గొర్లపల్లి బాపు, రావుల సత్యనారాయణ, నాయకులు భీమాగౌడ్, రాంచందర్, ప్రతాప్‌రెడ్డి, పాపయ్య, చీర్ల మొండన్న, కామెర శ్రీనివాస్, యేస్కూరి మోహన్, లింగయ్య, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.



తాండూర్: బోయపల్లిలో బీఆర్ఎస్‌లో చేరిన వారికి కండువాలు కప్పుతున్న నాయకులు

**అభివృద్ధి, పథకాలను చూసే చేరికలు**

తాండూర్, నవంబర్ 27 : రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను చూసే వివిధ పార్టీలకు చెందిన నాయకులు, మహిళలు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని ఉప సర్పంచ్ రౌతు వెంకటేశం, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు మాసాడి నారాయణ, మాజీ సర్పంచ్ మిట్ట వేణుగోపాల్ అన్నారు. తాండూర్ మండలంలోని బోయపల్లి గ్రామంలో సీపీఐకి చెందిన మానపల్లి భీమేశ్, ఎడ్ల బాపు, ఇతర పార్టీలకు చెందిన నాయకులు, మహిళలతో పాటు యువకులు బోయపల్లి ఎంపీటీసీ, బుగ్గ దేవస్థానం చైర్ పర్సన్ మాసాడి శ్రీదేవి ఆధ్వర్యంలో సోమవారం బీఆర్ఎస్‌లో చేరారు. బీఆర్ఎస్ నాయకులు వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సీఎం కేసీఆర్ చేసిన అభివృద్ధి చూసే బీఆర్ఎస్‌లో చేరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దాడి బాలాజీ, వార్డు సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**వేమనపల్లి మండలంలో..**

వేమనపల్లి, నవంబర్ 27 : మండల కేంద్రంతో పాటు సుంపుటం, గొర్లపల్లి, నీల్వాయి, కేతేనపల్లి , బుయ్యారం , చామనపల్లి , సూరారం, ముల్కలపేట గ్రామాల్లో సోమవారం బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కోలి వేణుమాధవ్‌రావు ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు ఇంటింటాప్రచారం నిర్వహించారు. బెల్లంపల్లి బీఆర్ఎస్ అభ్యర్థి దుర్గం చిన్నయ్యకు మద్దతుగా కారు గుర్తుకు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. దుర్గం చిన్నయ్య నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారన్నారు. ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో బీఆర్ఎస్‌కుమద్దతుగా కారు గుర్తుకు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం చైర్మన్ కుబిడె వెంకటేశం, సీనియర్ నాయకుడు పురాణం లక్ష్మీకాంత్, సర్పంచులు కుబిడె మధుకర్, కొండగొర్ల బాపు, మోర్ల పద్మ, తలండి స్వరూపారాణి, పల్లె రమేశ్‌గౌడ్, గోగర్ల శ్రీనివాస్, బెల్లంపల్లిమార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల లింగాగౌడ్ , నాయకులు కుర్రు వెంకటేశం, రుద్రభట్ల లక్ష్మీనారాయణ, లక్ష్మణ్ తదితరులున్నారు.

**తాండూర్ మండలంలో..**

తాండూర్, నవంబర్ 26 : తాండూర్ మండలంలో బోయపల్లిలో బుగ్గ దేవస్థానం చైర్ పర్సన్ మాసాడి శ్రీదేవి, సర్పంచ్ భీమ సునీత రాజ్‌కుమార్, ఉప సర్పంచ్ రౌతు వెంకటేశం, సీనియర్ నాయకుడు మాసాడి నారాయణ, మిట్ట నారాయణ, మిట్ట వేణుగోపాల్, రుకుం తిరుపతి, ఏల్పుల శంకర్, దాడి బాలాజీ, వార్డు సభ్యుడు ఇప్ప శివ, మేకార్తి మల్లేశ్, ఇప్ప తిరుపతి, కాసిపేట గ్రామంలో ఎంపీపీ పూసాల ప్రణయ్‌కుమార్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, తాండూర్‌లో జడ్పీటీసీ సాలిగామ బానయ్య, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ తాళ్లపల్లి పురుషోత్తం గౌడ్, రైతు బంధు సమితి మండల కన్వీనర్ దత్తాత్రేయరావు, కో ఆప్షన్ సభ్యుడు రహ్మత్‌ఖాన్, మత్స్యకార సంఘం జిల్లా అధ్యక్షుడు కంపెల చిన్నయ్య, మైనార్టీ మండల అధ్యక్షుడు ఎండీ గౌస్, నాయకులు జావేద్, బీఆర్ఎస్ తాండూర్ టౌన్ అధ్యక్షుడు ముస్కె సాగర్, బీఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షుడు గణపతి అంజి, ఉపాధ్యక్షుడు మంథెన శివకృష్ణ, మైనార్టీ నాయకులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అచ్చలాపూర్‌లో ఏఎంసీ డైరెక్టర్ గట్టు సంతోష్‌కుమార్, వైస్ ఎంపీపీ దాగాం నారాయణ, సర్పంచ్ దాగాం శంకరమ్మ, ఉప సర్పంచ్ అడ్వాల సత్యనారాయణ, నాయకులు దాగాం పాపయ్య, మాదారంలో సర్పంచ్ దరావత్ సాగరిక మంగీలాల్, ఉప సర్పంచ్ ఆసియా బేగం, కోల జ్యోతి, బోడ సతీశ్, రామగోని మహీదర్‌గౌడ్, సుభాష్, కొత్తపల్లిలో సర్పంచ్ ఏల్పుల రజిత రాజు, బీఆర్ఎస్ నాయకులు గిరిజన గ్రామాల్లో నర్సాపూర్ ఉప సర్పంచ్ మడావి ప్రభాత్‌రావ్, వార్డు సభ్యుడు ఆత్రం కన్నయ్య, బాబురావ్, గిరిజన నాయకులు తలండి తిరుపతి, టేకం గంగు, తొడసం సోము బీఆర్ఎస్ నాయకులు, మండలంలోని అన్ని గ్రామాలోల బీఆర్ఎస్ నాయకులు దుర్గం చిన్నయ్యకు మద్దతుగా కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



బెల్లంపల్లి : ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

**ఎమ్మెల్యే సతీమణి జయతార ప్రచారం**

బెల్లంపల్లి, నవంబర్ 27:నియోజకవర్గంలో ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య చేసిన అభివృద్ధిని చూసి కారు గుర్తుకు ఓటు వేయాలని బెల్లంపల్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దుర్గం చిన్నయ్య సతీమణి జయతార కోరారు. సోమవారం మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సింగరేణి స్థలాల్లో పట్టాలు ఇచ్చిన బీఆర్ఎస్ పార్టీకే ఈ ఎన్నికల్లో ఓటు అడిగే హక్కు ఉందని స్పష్టం చేశారు. ఎన్నికల సమయంలో వచ్చేవారిని నమ్మి మోసపోవద్దని సూచించారు. పట్టణంలోని 34 వార్డుల్లో బీఆర్ఎస్ శ్రేణులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, వార్డు కమిటీ సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



తాండూర్: బోయపల్లిలో ప్రచారం చేస్తున్న బుగ్గ దేవస్థానం చైర్ పర్సన్ మాసాడి శ్రీదేవి, బీఆర్ఎస్ శ్రేణులు

## బుగ్గ రాజన్న ఆలయంలో చిన్నయ్య పూజలు

బెల్లంపల్లిరూరల్, నవంబర్ 27: బెల్లంపల్లి మండలంలోని కన్నాల బుగ్గ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో సోమవారం కార్తీక సందడి నెలకొన్నది. బెల్లంపల్లి, మందమర్రి, తాండూర్, కాసిపేట మండలాల్లోని పలు గ్రామాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి పూజలు చేశారు. మహిళలు కార్తీక దీపాలను వెలిగించి మొక్కులు చెల్లించుకున్నారు. బీఆర్ఎస్ బెల్లంపల్లి అభ్యర్థి దుర్గం చిన్నయ్య బుగ్గ ఆలయానికి చేరుకొని శివాలయంలో పాలాభిషేకం చేశారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయం చైర్మన్ మాసాడి శ్రీదేవి శ్రీరాములు, జడ్పీ వైస్ చైర్మన్ టీ సత్యనారాయణ, ఎంపీపీ శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు కే లక్ష్మణ్, పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



అభిషేకం చేస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి దుర్గం చిన్నయ్య



తాండూర్ : కొత్తపల్లిలో ప్రచారం చేస్తున్న సర్పంచ్ ఏల్పుల రజిత, బీఆర్ఎస్ శ్రేణులు




వేమనపల్లి : కేతనపల్లిలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



తాండూర్ : గిరిజన గ్రామాల్లో ప్రచారం చేస్తున్న గిరిజన నాయకులు, బీఆర్ఎస్ శ్రేణులు